క్లుప్తంగా

ఆరె కటిక సంఘం అధ్యక్షుడిగా సుభాష్



సుభాష్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

ఆమనగల్లు: సూర్యవంశ ఆరెకటిక సంఘం మండల అధ్యక్షుడిగా కమ్మేకర్ సుభాష్‌ను ఎన్ను కున్నారు. బుధవారం పట్టణంలో సంఘం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ నియామకం చేపట్టారు. ఉపాధ్యక్షుడిగా యాదీలాల్‌ను ఎన్నుకున్నారు. అనంతరం సుభాష్, యాదీలాల్‌ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయ కులు రమేష్, అమర్‌సేన్, నిరంజన్, శ్రీను, శం కర్, సుమన్, బబ్లూ, కుమార్, శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు ఏడీఏగా శోభారాణి



ఆమనగల్లు: ఆమనగల్లు డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాల కులుగా కె.శోభారాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఆదిలక్ష్మి జిల్లాలోని రాంజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రానికి బదిలీ అయ్యారు. కాగా హైదరాబాద్‌లోని హాకా సంస్థలో పనిచేస్తున్న శోభారాణి బదిలీపై ఏడీఏగా ఆమనగల్లుకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఏడీఏను మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ఆర్థిక సాయం అందజేత



యాదమ్మకు నగదు అందజేస్తున్న భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల చిన్న రాజయ్య ఫిబ్రవరి 12న మృతిచెందగా, సహకార సం ఘం తరపున మృతుడి కుటుంబానికి అందించే రూ.25వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం సంఘం కార్యాలయంలో చైర్మన్ చేగూరి భరత్ కుమార్ మృతుడి భార్య ఏర్పుల యాదమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగమయ్య, మేనేజర్ ఐలేష్‌యాదవ్, మాజీ వైస్ చైర్మన్ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



క్రీడా దుస్తులను చూపుతున్న విద్యార్థులు

తుర్కయంజాల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వేణుగోపాల స్వామి ఆలయం చైర్మన్ కె.రాఘవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కొహెడ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు రూ.30వేలు వెచ్చించి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృ ందం ఘనంగా సన్మానించింది. ఈ కార్య క్రమంలో హెచ్‌ఎం తిరుపతిబాయ్, ఉపాధ్యా యులు రాజు, లక్ష్మణ్, గోపాల్‌రెడ్డి, కొం డయ్య, ఉమామహేశ్వరి, రాధా మాధవి, గణేశ్, అమర్‌సింగ్, చంద్రమోహన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్షిక అడ్వైజరీ కౌన్సిల్



అవంతి గ్రూప్స్ వార్షిక అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సభ్యుల

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని గుంత పల్లిలోని అవంతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం అవంతి గ్రూప్స్ వార్షిక అడ్వయి జరీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అవం తి విద్యాసంస్థల చైర్మన్ ముత్తెంశెట్టి శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశా నికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, అవంతి గ్రూప్స్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు డాక్టర్ టీహెచ్ హనుమాన్ చౌదరి, జేఎన్‌టీయూ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ వాహిద్, వివిధ విభాగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు.

‘మీ సేవ’లో సమస్యలు

మీ సేవా కేంద్రాల్లో చెల్లించే రుసుముకు ఆన్‌లైన్ పేమెంట్ తప్పనిసరి చేయడంతో ప్రజలకు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. స్మార్ట్ ఫోన్, ఫోన్‌పే విధానంపై అవగాహన లేని వారు ఇతరులను ఆశ్రయించి అవస్థలపాలవుతున్నారు.

- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ఆన్లైన్ విధానంలోనే రుసుము చెల్లింపులకు అనుమతి



మంచాల: ప్రభుత్వం నుంచి ఏ సర్టిఫికెట్ కావాలన్నా మీ సేవా కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోవాలి. కుల, ఆదాయ, స్థానికత సర్టిఫికెట్, రెవెన్యూ, జనన, మరణ ధృవీకరణ సర్టిఫికెట్లను సైతం ప్రభుత్వం మీ సేవా కేంద్రాల నుంచే అందజేస్తోంది. ఆన్‌లైన్ విధానంలో నిర్ణీత కాలంలో ప్రజలకు సర్టిఫికెట్‌లు అందజేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఈ మేరకు మండల కేంద్రంతో పాటుగా గ్రామాల్లోనూ ఏర్పాటు చేయించింది.

పాత పద్ధతికి మంగళం

గతంలో తమ వద్దనున్న ఆధారాలతో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకునేవారు. మీ సేవా నిర్వహ కులకు రుసుమును నగదు రూపంలో చెల్లించే వారు. దరఖాస్తులు చేసుకునే సమయంలో నిర్వహ కులు ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారని ఆరో పణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఐదు నెలలుగా ఆన్ లైన్ విధానం అమలు చేస్తోంది. దీంతో రైతులు, స్మార్ట్ ఫోన్ వాడని వారు.. ఫోన్‌పే, పేటీఎం, గూగు ల్‌పే లేని వారు స్కానింగ్ చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ అందుబాటులో ఉన్నవారిని బ్రతిమిలాడుతూ.. నగదు ఇస్తాం.. స్కాన్ చేసి సాయం చేయాలని కోరుతున్నారు. స్కానర్‌తో పాటుగా తమలాంటి వారి కోసం నగదు రూపం లోనూ రుసుం స్వీకరించాలని కోరుతున్నారు. ఇదే విషయమై మీ సేవా నిర్వాహకులను కోరగా ప్రభుత్వ నిబంధనలు అమలు చేయడమే తమ విధి అని సమాధానం ఇచ్చారు.

వెసులుబాటు కల్పించాలి



ఈ మధ్య కాలంలో కుల, ఆధాయ సర్టిఫికెట్లు తీసుకోవా లంటే మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ చేయాలని నిబంధన పెట్టారు. దీంతో స్మార్ట్ ఫోన్ వాడని తమలాంటి వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇతరులను బత్రిమిలాడుకుని స్కాన్ చేయించుకుంటు న్నాం. దీన్ని నుంచి తమకు వెసులుబాటు కల్పిం చాలని కోరుతున్నాం.

– పాండునాయక్, రైతు, ఎల్లమ్మతండా

రుసుము చెల్లించాల్సి ఉంటుంది



మాకు మీ సేవా నిబంధ నలు తెలియవు. అవి నిర్వాహకులకు మాత్రమే అవగాహన ఉంటుంది. కొంత రుసుము మాత్రం చెల్లించాల్సి ఉంటుంది. ఎలా చెల్లిం చాలనేది నిర్వాహకులను అడిగి తెలుసుకుం టాం.

– ఎంవీ ప్రసాద్, తహసీల్దార్, మంచాల

ఉద్యోగులకు బదిలీలు సహజం



బదిలీపై వెళ్తున్న మేనేజర్ రాధిక దంపతులను సన్మానిస్తున్న పాడి రైతులు, సిబ్బంది, నాయకులు

కడ్తాల్: ఉద్యోగులకు బదిలీలు సహజమని బీఆర్ ఎస్ నాయకుడు చేగూరి మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రాధిక విజయ డెయిరీ ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు బుధవారం మైసిగండిలో ఆమెకు వీడ్కోలు సన్మాన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా మహేశ్ మాట్లాడుతూ.. మేనేజర్‌గా ఆమె రైతు లకు అందించిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపో తయని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఉత్తమ పనితీరు కనబర్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొం దారని చెప్పారు. అనంతరం మేనేజర్ రాధిక దంప తులకు మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలశీతలీకరణ సిబ్బంది, పాడి రైతులు రంగయ్య, మోహన్‌రెడ్డి, నర్సింహ, శ్రీని వాస్, రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి ‘కారు’ గూటికి



కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని గోవిందాయిపల్లి తం డాకు చెందిన పలువురు యువజన కాంగ్రెస్ కార్యక ర్తలు, నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్ నాయక్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో దశరథ్‌నాయక్ వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి పాలన నచ్చకనే పార్టీ మారుతున్నామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో గణేశ్, జైపాల్, గోపాల్, మునీందర్, దశరథ్, నరి, మల్లేశ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీ టీసీ మాజీ సభ్యులు లచ్చిరామ్‌నాయక్, ప్రియా రమేశ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు సంతోశ్‌కుమార్, గోపాల్, అంజి, హం జద్, శివరాం, దాస్య, గోపాల్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

గ్రామాలు ప్రశాంతతకు నిలయాలు

గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు



కుర్మిద్దలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ కృష్ణంరాజు, ఎస్‌ఐ తేజంరెడ్డి తదితరులు

యాచారం: గ్రామాలు ప్రశాంతతకు నిలయాలని.. గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ప్రజలే అప్రమత్తం గా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణం రాజు అన్నారు. బుధవారం ఠాణా పరి ధిలోని కుర్మిద్దలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ.. గ్రామాల్లో కొత్త వ్యక్తుల సంచారం.. చోరీలు, గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ప్రజలు అప్రమత్తం గా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతం ఎంతో అభి వృద్ధి చెందుతుందని.. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సం దర్భంగా గ్రామంలో పోలీసులు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధి అభినందనీయం

హిమాచల్‌ప్రదేశ్ బృందం కితాబు



తుర్కయంజాల్ సహకార సంఘం వద్ద హిమాచల్ ప్రదేశ్ సభ్యుల బృందం

తుర్కయంజాల్: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని అపెక్స్ బ్యాంకు అధ్యక్షులు, డైరక్టర్లు, సీనియర్ సిబ్బంది బృందం బుధవారం తుర్కయంజా ల్‌లోని రైతు సేవా సహకార సంఘాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్, సంఘం చైర్మన్ కొత్తకుర్మ సత్త య్యతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సంఘం అభివృద్ధికి చేపట్టిన చర్యలు, పని విధా నాన్ని, రైతుల కోసం చేపడుతున్న చర్యలపై వివ రించారు. బీఎన్‌రెడ్డి నగర్, కొహెడలోని బ్రాంచి కార్యాలయాలు, గోదాంలను పరిశీలించారు. సం ఘం అభివృద్ధిని చూసి సత్తయ్యను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సీటీఐ గౌతమ్, డీసీసీబీ ఏజీఎం శైలజ, హిమాచల్ ప్రదేశ్ డెలిగేట్స్ జీబీ శర్మ, శక్తి చంద్ ఠాకూర్, ప్రేమ్ కంషల్, సం ఘం సెక్రటరీ వై.రాందాసు తదితరులు పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాలులో ఎలాంటి నాలా లేదు

ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఆనంద్‌రెడ్డి

బడంగ్‌పేట్: పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్‌హాలును ఎలాంటి నాలాను ఆక్రమించి నిర్మించలేదని, కబ్జాలు చేసి నిర్మించారన్న విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపీటీసీ మాజీ సభ్యుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పెద్దబావి ఆనం ద్‌రెడ్డి అన్నారు. బుధవారం బడంగ్‌పేటలోని గార్డెన్‌లో నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2007లో జీపీ అనుమ తితో మల్లారెడ్డి పేరుతో ఫంక్షన్‌హాల్ నిర్మించి 2009లో ప్రారంభించామన్నారు. గాంధీనగర్ దగ్గర ఉన్న తుర్కదానికుంట నుంచి వరదనీరు, వాననీరు పొలాల గుండా పారుతూ బడంగ్‌పేట్ ప్రధాన రహదారిలో నిర్మించిన కల్వర్టు కింద మత్తడి దాటుతూ కాశీబుగ్గ ఆలయం మీదుగా శివనారాయణపురం కాలనీ దాటుతూ పెద్ద చెరు వుకు చేరుకునేది. ఈ కాలువ చాలా సంవత్స రాలు కొనసాగింది. రెండేళ్ల క్రితం వరద కాలు వను మట్టితో నింపేయడం కారణంగా ఈ సమస్య తలెత్తిందని పేర్కొన్నారు. ఆ వరద కాలువను బీజేపీ నాయకులు మట్టిపోసి మూసి వేశారని ఆరోపించారు. శివసాయినగర్ కాలనీకి చెందిన సెప్టిక్‌ట్యాంక్‌ను కూడా బీజేపీ నాయ కులు మట్టితో మూసివేయడంతో కాలనీవా సులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. 20 ఏళ్ల క్రితం సైకిల్‌పై పాలు అమ్మిన అందెల శ్రీరాములు కల్వర్టు మీద నుంచి రోజు వచ్చేవా డన్న సంగతి మరిచిపోయాడా అని నిలదీశారు. బీజేపీ నాయకులే మట్టిని పోసి, తిరిగి వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. అందెల శ్రీరాములు జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే సబితా రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

బీఆర్‌ఎస్‌వి దొంగ దీక్షలు

- ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు గులాబీ నేతలకు లేదు
- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్



మాట్లాడుతున్న క్యామ రాజేశ్

కడ్తాల్: రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని.. ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బీఆర్‌ఎస్ నేతలకు లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేశ్ అన్నారు. బుధ వారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతు సంక్షే మం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహ ర్నిశలు పనిచేస్తుంటే రైతుదీక్షల పేరిట బీఆర్‌ఎస్ నేతలు దొంగ దీక్షలు చేపడుతున్నారని విమర్శిం చారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రైతులను కలవ డానికి ఇష్టపడని నాయకులకు అధికారం పోగానే ప్రజలు గుర్తుకు వస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న ఆరోపణ లను, మాటలను ప్రజలు చీత్కరించుకుంటు న్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని మోస పూరిత వాగ్దానాలు ఇచ్చి రెండు సార్లు అధికారం చేపట్టినా రూ.లక్ష కూడా మాఫీ చేయలేకపో యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుం దన్నానరు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా పేరిట ఎకరాకు రూ.12వేలు రైతుల ఖాతాలోనే జమ చేస్తుందన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారం టీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాబుద్దీన్, రవి, భానుకిరణ్, నరేశ్, శ్రీకాంత్, సాయి, రమేశ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధి లోని కర్కల్‌పహాడ్‌లో శివ మహాపడి పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాలధారణ స్వాము లు ఆలపించిన పాటలు భక్తులను మంత్రముగ్దులు చేశాయి. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు యాట నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించండి

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్



సూపరింటెండెంట్ మహ్మద్‌కు వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

మంచాల: గతంలో గుర్తించిన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కంభాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన లింగంపల్లి, నోముల, మంచాల గ్రామాలకు చెం దిన లబ్ధిదాలతో కలిసి మంచాల మండల కార్యా లయంలో సూపరింటెండెంట్ మహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. లింగంపల్లి గేట్ వద్ద గత ప్రభుత్వం 96 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించింద ని.. గ్రామ సభలు పెట్టి లాటరీల ద్వారా లబ్ధిదారు లను ఎంపిక చేసిందని గుర్తు చేశారు. 16 నెలలు అవుతుతున్నా.. ప్రభుత్వం మారినా లబ్ధిదారులకు మాత్రం ఇళ్లు అప్పగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల పం పిణీ చేపట్టాలని కోరారు.

ఎల్‌బీనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

హస్తినాపురం: ఎల్‌బీనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్ద డమే తన లక్ష్యమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్కొన్నారు. హస్తినాపురం డివిజన్ సప్తగిరిహిల్స్ కాలనీలో రూ.65 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను బుధవారం ఆయన స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాతానా యక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా అధికారంలో ఉన్నవాళ్లు నియోజకవర్గం అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో నిధులు మంజూరుచేసి అభివృద్ధి చేస్తుంటే రాజకీ యాలు చేస్తూ అడ్డుకోవాలని చూస్తున్నారని విమ ర్శించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాల కబ్జాలు, ఆక్రమణలతోనే ఇన్నాళ్లు పాలన సాగిం చిన కొందరు నాయకులు అభివృద్ధి పనుల విష యంలో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సప్తగిరిహిల్స్ కాలనీ వాసులకు రోడ్లు, డ్రైనేజీ కోసం అడిగితే నిధులను మంజూరు చేయకుండా ప్రజాప్రతినిధులం అని చెప్పుకునే నాయకులు ఇబ్బందులు పెట్టారని కానీ తమ ప్రభుత్వం కాలనీల్లోని సమస్యలు తీర్చేం దుకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, నాయకులు శశిధర్‌రెడ్డి, నర్సింహ్మాయా దవ్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌యా దవ్, దేరంగుల కృష్ణ, దాము మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న మధుయాష్కీగౌడ్

జైభవానీ.. వీర శివాజీ



మాడ్గుల: ఇర్విన్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



ఆమనగల్లు: వద్ద నివాళి అర్పిస్తున్న ఆరెకటిక సంఘం నాయకులు

మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు అన్నారు. యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు.

– ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం జోన్ బృందం



ఆమనగల్లు: కోనాపూర్ గేటు వద్ద శివాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు



యాచారం: నల్లవెల్లిలో యువత



కడ్తాల్: మైసిగండిలో నివాళి అర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్